# కరెంట్ అఫైర్స్ రౌండప్

## 2019 (జనవరి - జూన్)

**తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నియామక పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 2019 జనవరి నుంచి జూన్ వరకు ఆర్నెల్ల కరెంట్ అఫైర్స్ అందిస్తున్నాం.**



**నిన్నటి 'విద్య'తరువాయి...**

- మాజీ విదేశాంగ కార్యదర్శి సుబ్రమణ్యం జయశంకర్ 2019 మే 31న ఏ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు?
  *- విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ*
- గతంలో నిర్మలా సీతారామన్ నిర్వహించిన రక్షణ శాఖను 2019 మే 31న ఎవరు స్వీకరించారు? *- రాజ్‌నాథ్ సింగ్*
- హాక్ అడ్వాన్స్‌డ్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను పూర్తి సామర్థ్యంతో నిర్వహించగలిగిన తొలి ఐఏఎఫ్ మహిళా పైలెట్? *- మోహనా సింగ్*
- ఎల్ సాల్వడార్ అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? *- నయీబ్ బుకేలే*
- జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) గా ఐదేళ్ల కాలానికి తిరిగి నియమితులై కేబినెట్ ర్యాంకు దక్కించుకున్న తొలి ఎన్ఎస్ఏ?
  *- అజిత్ దోవల్*
- ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్ కప్–3, 2019 ఎక్కడ జరిగింది? *- మ్యూనిచ్, జర్మనీ*
- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల విభాగంలో బంగారు పతకం సాధించి తన పేరున ఉన్న ప్రపంచ రికార్డును తానే తిరగ రాసుకున్నది ఎవరు? *- సౌరభ్ చౌదరీ*
- 2020 టోక్యో ఒలంపిక్స్‌కు 7వ ఒలంపిక్ కోటా సాధించిన భారత్ షూటర్ ఎవరు?
  *- మనూ బకర్*
- అజర్‌బైజాన్‌లోని బకు ఒలంపిక్ స్టేడియంలో జరిగిన 'యూఈఎఫ్ఏ యూరోపా లీగ్ 2019' టైటిల్‌ను గెలుచుకున్న ఫుట్‌బాల్ క్లబ్ ఏది? *- చెల్సియా*
- భారత్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై) 2019 నేపథ్యం?
  *- 'యోగా ఫర్ హార్ట్'*
- భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత వారాన్ని ఎప్పుడు పాటిస్తుంది?
  *- జూన్ 3–7, 2019*
- అమెరికాలోని మేరీలాండ్‌లో జరిగిన 92వ 'స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బీ కాంటెస్ట్' లో గెలుపొందిన 8 మందిలో ఎంత మంది భారత సంతతి చిన్నారులు ఉన్నారు? *- 6*
- 'ఆర్డెన్ మెక్సికానా డెల్ అగ్యూలా అజ్టికా' (ఆర్డర్ ఆఫ్ ది అజ్టిక్ ఈగల్) అవార్డు పొందిన భారత రాజకీయ నాయకుడు/నాయకురాలు? *- ప్రతిభా పాటిల్*
- 2019 మే 31న భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్ షా ఏ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు?
  *- హోం శాఖ*
- 24వ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ (సీఎన్ఎస్) గా మారిన తొలి హెలికాప్టర్ పైలెట్?
  *- అడ్మిరల్ కరంబీర్ సింగ్*
- ఏ కమిషన్‌కు జుడీషియల్ మెంబర్‌గా జస్టిస్ వి. కె. జైన్ పదవీ కాలాన్ని మరో ఏడాది పొడిగించారు?
  *- నేషనల్ కన్జ్యూమర్ డిస్‌ప్యూట్స్ రిడ్రెసల్ కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ)*
- 56 దేశాల్లోని 403 నగరాల ''ట్రాఫిక్ ఇండెక్స్ 2018''లో అత్యంత రద్దీ నగరంగా అగ్రస్థానంలో నిలిచిన భారతీయ నగరం ఏది? *- ముంబై*
- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్. హర్షవర్ధన్, కేరళలోని ఏ వ్యాధిపై ఇటీవల సమీక్షించారు?
  *- నిఫా వైరస్ వ్యాధి*
- యోగా పై అవగాహన కల్పించడంలో ముఖ్య భూమిక పోషించిన మీడియాకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అందించే అవార్డు?
  *- అంతర్‌రాష్ట్రీయ యోగాదివస్ మీడియా సమ్మాన్*
- ప్రపంచంలోనే మూడోది, భారత్‌లో మొదటిదైన డైనోసార్ మ్యూజియం కమ్ పార్క్ ఎక్కడ ప్రారంభమైంది? *- గుజరాత్*
- జేష్టాష్టమి రోజున 'ఖీర్ భవానీ మేళా' అనే వార్షికోత్సవం ఇటీవల ఎక్కడ జరిగింది?
  *- జమ్మూకశ్మీర్*
- ఇటీవల ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (భారత పురావస్తు పరిశోధనా సంస్థ) ఏ కట్టడాన్ని జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్మారక చిహ్నంగా ప్రకటించింది?
  *- చౌఖండీ స్తూపం*
- ఏ సంవత్సరం నాటికి పౌరులందరికీ కుళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? *- 2024*
- భారత్‌లో సౌరశక్తి వంటగదులు కలిగిన తొలి గ్రామంగా ఆవిర్భవించిన బంచా ఏ రాష్ట్రంలో ఉంది?
  *- మధ్యప్రదేశ్‌లోని బెతుల్ జిల్లా*
- ట్రేడ్ అండ్ డిజిటల్ ఎకానమీపై జీ– 20 మంత్రుల సమావేశం ఎక్కడ జరిగింది?
  *- ట్సుకుబా, జపాన్*
- ఏ మధ్య ఆఫ్రికా దేశంలో అత్యధికంగా మగ పిల్లల్లో బాల్య వివాహాలు 28 శాతం వరకూ జరుగుతున్నాయి?
  *- సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్*
- అడీస్ అబాబాలో జరిగిన సమావేశంలో ఆఫ్రికా సమాఖ్య (ఏయూ) పీస్ అండ్ సెక్యూరిటీ కౌన్సిల్ నుంచి తాత్కాలిక బహిష్కరణకు గురైన ఆఫ్రికా దేశం?
  *- సూడాన్*
- రష్యా ప్రారంభించిన తొలి ఆర్కిటిక్ టూరిస్ట్ రైలు పేరు? *- జరీన్‌గోల్డ్*
- హరప్పా నాగరికత విలసిల్లిన గుజరాత్‌లోని లోథల్ వద్ద మారీటైం మ్యూజియం ఏర్పాటుకు భారత ప్రభుత్వంతో చేతులు కలిపిన దేశం? *- పోర్చుగల్*
- వచ్చే ఐదేళ్లలో వెయ్యి మంది సివిల్ సర్వెంట్లకు శిక్షణ ఇవ్వడానికి భారత్‌కు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎన్‌సీజీజీ) తో ఏ దేశ సివిల్ సర్వీసెస్ కమిషన్ ఒప్పందం కుదుర్చుకుంది? *- మాల్దీవులు*
- మాల్దీవుల అత్యున్నత పురస్కారం 'రూల్ ఆఫ్ నిషాన్ ఇజుద్దీన్'తో ఎవరిని సత్కరించారు? *- నరేంద్ర మోదీ*
- ఇంగ్లండ్‌కు చెందిన సేవ్ ది చిల్డ్రన్ అనే స్వచ్ఛంద సంస్థ విడుదల చేసిన '3వ ఎండ్ ఆఫ్ చైల్డ్‌హుడ్ ఇండెక్స్ 2019'లో అగ్రస్థానం దక్కించుకున్న దేశం? *- సింగపూర్*
- ఇంగ్లండ్‌కు చెందిన సేవ్ ది చిల్డ్రన్ అనే స్వచ్ఛంద సంస్థ విడుదల చేసిన '3వ ఎండ్ ఆఫ్ చైల్డ్‌హుడ్ ఇండెక్స్ 2019'లో భారత్ ర్యాంక్? *- 113*
- సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల – జీ 20 ఆర్థిక మంత్రుల సమావేశం ఎక్కడ జరిగింది?
  *- ఫుకుయోకా, జపాన్*
- మహాత్మా గాంధీ 150 జయంతిని పురస్కరించుకుని ఏ దేశంలోని భారత రాయబార కార్యాలయం 'గాంధీ సైకిల్ ర్యాలీ ఫర్ పీస్'ను నిర్వహించింది? *- సౌదీ అరేబియా*
- 2వ గ్లోబల్ డిస్‌ఎబిలిటీ సమ్మిట్ ఎక్కడ జరిగింది? *- బ్యూనస్ ఎయిరీస్, అర్జెంటీనా*
- 2019–20, 2వ బైమంత్లీ మానిటరీ పాలసీ రేట్ల ప్రకారం సవరించిన రెపో రేటు?
  *- 5.75%*
- ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ(ఎంపీసీ) అంచనా ప్రకారం భారత జీడీపీ వృద్ధిరేటు?
  *- 7.0%*
- ఆర్బీఐ ఇటీవల ఏ విధమైన ఆన్‌లైన్ లావాదేవీల ఛార్జీలను రద్దు చేసింది?
  *- ఎన్ఈఎఫ్‌టీ (నెఫ్ట్) – ఆర్‌టీజీఎస్*
- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నుంచి విద్యుత్‌ను అందుకున్న తొలి భారత మెట్రో ప్రాజెక్ట్‌గా ఆవిర్భవించినది?
  *- ఢిల్లీ మెట్రో రైల్‌కార్పోరేషన్*
- 'ఇనోప్లోట్రూప్స్ తవన్‌జెనిసిస్' అనే కొత్త జాతి పేడపురుగును ఎక్కడ కనుగొన్నారు?
  *- అరుణాచల్ ప్రదేశ్*
- సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్‌లో ప్రచురితమైన నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ శాస్త్రవేత్తలు, సహోద్యోగుల అధ్యయనం ప్రకారం నిఫా వైరస్‌ను నయం చేయగల ప్రయోగదశలో ఉన్న ఎబోలా డ్రగ్ పేరు?
  *- రెమ్డీసివిర్*
- హైపర్‌సోనిక్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్ వెహికల్ (హెచ్ఎస్‌టీడీవీ)ను విజయవంతంగా ఎక్కడ ప్రయోగించారు? *- ఒడిశా*
- పార్లమెంటరీ వ్యవహారాలపై కొత్తగా ఏర్పాటుచేసిన కేబినేట్ కమిటీకి ఎవరు నాయకత్వం వహిస్తారు?
  *- రాజ్‌నాథ్ సింగ్*
- 2019 జూన్ 30న పదవీ విరమణ చేయనున్న అజీం ప్రేమ్‌జీ ఏ సంస్థ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్? *- విప్రో*
- 4 ఏళ్ల కాలానికి నియమితులైన మధ్యంతర సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ (సీవీసీ)?
  *- శరద్ కుమార్*
- అరుణ్‌జైట్లీ తర్వాత రాజ్యసభ నాయకుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
  *- థావర్‌చంద్ గెహ్లాట్*
- 17వ లోక్‌సభ ప్రొటెం స్పీకర్ ఎవరు?
  *- వీరేంద్ర కుమార్*
- 'క్యాంటర్ ఫిట్జరాల్డ్ యూ21 ఇంటర్నేషనల్ 4 నేషన్స్ టైటిల్'ను గెలుచుకున్న జూనియర్ మహిళా హాకీ జట్టు దేశం? *- భారత్*
- భారత్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భూటియా కంటే అధికంగా మోస్ట్ క్యాప్డ్ ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా పేరు తెచ్చుకున్న క్రీడాకారుడు?
  *- సునీల్ ఛత్రీ*
- ఫోర్బ్స్ మేగ్‌జైన్ ప్రకారం ప్రపంచంలో తొలి బిలియనీర్ రాపర్ ఎవరు? *- జే–జెడ్*
- 40వేల డాలర్ల ఉమెన్స్ ప్రైజ్ ఫర్ ఫిక్షన్‌లో అందుకున్న 'యాన్ అమెరికన్ మ్యారేజ్' నవలా రచయిత్రి? *- టయారీ జోన్స్*
- భూతాపానికి వ్యతిరేకంగా పోరాడినందుకు ఆమ్నెస్టీ హ్యూమన్ రైట్స్ అవార్డు – 'అంబాసిడర్ ఆఫ్ కాన్‌సైన్స్' పొందింది?
  *- గ్రేటా తున్‌బర్గ్*
- తొలిసారిగా రాష్ట్రపతి సువర్ణ కమలం పురస్కారాన్ని అందుకున్న కన్నడ చలనచిత్రం?
  *- సంస్కార*
- ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి, అంతరిక్ష యుద్ధాలకు సాయుధ దళాల సామర్థ్యాన్ని పెంచడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన కొత్త ఏజెన్సీ పేరు?
  *- డిఫెన్స్ స్పేస్ రీసెర్చ్ ఏజెన్సీ*
- మధ్య భారతంలో తొలి సిక్కు మ్యూజియం ఇటీవల ఎక్కడ ప్రారంభమైంది?
  *- రాయ్‌పూర్, ఛత్తీస్‌గఢ్*
- ఏ పథకం కింద రైతులు నెలకు వంద రూపాయల చొప్పున చెల్లించాలి?
  *- ప్రధాన్ మంత్రి కిసాన్ పెన్షన్ యోజన*
- ఇ–ఫారినర్ ట్రిబ్యునల్ (ఇ–ఎఫ్‌టీ) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందిన రాష్ట్రం? *- అసోం*
- ఏ సంవత్సరం నాటికి దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి భారత్ లక్ష్యంగా పెట్టుకుంది? *- 2024*
- 'నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్'(ఎన్ఎస్ఎస్ఓ) ప్రచురించిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) సమాచారం ప్రకారం ఏ రాష్ట్రంలో మహిళా శ్రామిక శక్తి పాల్గొనే రేటు అత్యల్పంగా ఉంది? *- బిహార్*
- ప్లాస్టిక్ వ్యర్థాలతో రోడ్డు నిర్మించిన తొలి నగరం? *- లక్నో*
- అసోం, మణిపూర్, నాగాలాండ్‌లలో తీవ్రవాద స్థావరాలను నేలమట్టం చేయడానికి భారత్, మయన్మార్ చేపట్టిన ఆపరేషన్ పేరు?
  *- ఆపరేషన్ సన్‌రైజ్–2*
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వృక్షాలను జీవ సంస్థలుగా గుర్తించిన దేశం?
  *-ఎల్ సాల్వడార్*
- జీ–7 సమ్మిట్ 45వ సెషన్‌కు ఆతిథ్యమివ్వనున్న దేశం? *- బియారిట్జ్, ఫ్రాన్స్*
- 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్' విడుదల చేసిన 'గ్లోబల్ పీస్ ఇండెక్స్ 2019' లో అగ్రస్థానం దక్కించుకున్న దేశం?
  *- ఐస్‌లాండ్*
- 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్' విడుదల చేసిన 'గ్లోబల్ పీస్ ఇండెక్స్ 2019' లో భారత్ ర్యాంక్? *- 141*
- కరెన్సీ విలువను దెబ్బతీసిన అధిక ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు పదివేలు, 20వేలు, 50వేల డినామినేషన్‌తో కొత్త నోట్లను విడుదల చేయనున్న దేశం?
  *- వెనిజులా*
- తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఉద్దేశించిన 'భారత్–ఇటలీ జాయింట్ వర్కింగ్ గ్రూప్' (జేడబ్ల్యూజీ) 2వ సమావేశం ఎక్కడ జరిగింది? *- న్యూఢిల్లీ, భారత్*
- 2030 నుంచి పెట్రోల్, డీజిల్ విక్రయాల్ని నిషేధించనున్న దేశం? *- ఐర్లాండ్*
- ట్రస్ట్ రీసెర్చ్ అడ్వైజరీ(టీఆర్ఏ) నివేదిక 'బ్రాండ్ ట్రస్ట్ రిపోర్ట్ 2019' ప్రకారం భారత్‌లో అత్యంత విశ్వసనీయ బ్రాండ్‌గా అగ్రస్థానం దక్కించుకున్న సంస్థ? *- డెల్*
- ఫోర్బ్స్ రూపొందించిన 'వరల్డ్స్ 2000 లార్జెస్ట్ పబ్లిక్ కంపెనీస్' జాబితాలో ప్రపంచంలో 71వ స్థానం దక్కించుకున్న సంస్థ, అలాగే జాబితాలో స్థానం దక్కించుకున్న 57 భారత కంపెనీల్లో అగ్రస్థానంలో నిలిచిన సంస్థ? *- రిలయన్స్ ఇండస్ట్రీస్*
- బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా(బీఎస్ఐ), జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జెడ్ఎస్ఐ) విడుదల చేసిన డేటా ప్రకారం ఏ రాష్ట్రంలో అత్యధికంగా 59 కొత్త జాతులను కనుగొన్నారు? *- కేరళ*
- 'తీరం నుంచి తీరం వరకూ జీరో ప్లాస్టిక్ వ్యర్థం' లక్ష్యంతో 2021 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించనున్న దేశం?
  *- కెనడా*
- నేషనల్ జియోగ్రఫిక్ సొసైటీ ప్రపంచంలోనే ఎత్తైన ఆపరేటింగ్ ఆటోమేటెడ్ వెదర్ స్టేషన్‌ను ఇటీవల ఎక్కడ ఏర్పాటు చేసింది?
  *- మౌంట్ ఎవరెస్ట్*
- ఇస్రో ఏ సంవత్సరం నాటికి తమ సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది? *- 2030*
- అంతరిక్షంలో పరారుణ కాంతిని 16 ఏళ్లపాటు అన్వేషించిన నాసాకు చెందిన ఏ టెలిస్కోప్‌కు 2020, జనవరి 30న శాశ్వత విశ్రాంతి నివ్వనున్నారు?
  *- స్పిట్జర్ స్పేస్ టెలిస్కోప్*
- 17వ లోక్‌సభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎవరు ఎన్నికయ్యారు? *- ఓం బిర్లా*
- భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు? *- రబీ ఎన్ మిశ్రా*
- స్లొవేకియా తొలి మహిళా అధ్యక్షురాలిగా ఎవరు నియమితులయ్యారు?
  *- జుజానా కాపుటోవా*
- ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
  *- ఇంజెర్ ఆండర్సన్*
- అసోంలోని ఈ–ఫారినర్ ట్రిబ్యునల్ (ఈ–ఎఫ్‌టీ) సీఈఓగా ఎవరు నియమితులయ్యారు? *- ఆనంద్ ప్రకాశ్ తివారీ*
- ఫోర్బ్స్ రూపొందించిన ప్రపంచంలో అత్యధిక పారితోషికం పొందిన క్రీడాకారుల జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారత క్రీడాకారుడు ఎవరు? *- విరాట్ కోహ్లీ*
- 2019–ఫిఫా వరల్డ్ ర్యాంకుల్లో భారత్ స్థానం? *- 101*
- చైనాలోని గ్జింటాయ్‌లో జరిగిన బ్లిట్జ్ ఈవెంట్‌లో '2019 ఏషియన్ కాంటినెంటల్ చెస్ ఛాంపియన్‌షిప్' విజేతగా నిలిచిన భారత్ చెస్ గ్రాండ్‌మాస్టర్?
  *- నిహాల్ సరిన్*
- ఎఫ్ఐహెచ్ (ఫెడరేషన్ ఇంటర్నేషనలీ డీ హాకీ) 2019 పురుషుల హాకీ టోర్నమెంట్ ఫైనల్స్ ఎక్కడ జరిగింది?
  *- భువనేశ్వర్, భారత్*
- ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్ (డబ్ల్యూటీఏ) ర్యాంకుల్లో అగ్రస్థానం దక్కించుకున్నది?
  *- నయోమీ ఒసాకా( జపాన్)*
- భారతదేశ అత్యున్నత సాహితీ పురస్కారం–54వ జ్ఞానపీఠ అవార్డును న్యూఢిల్లీలో ఎవరికి ప్రదానం చేశారు?
  *- అమితవ్ ఘోష్*
- యూనిసెఫ్ (యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్) అమెరికన్ చాప్టర్– 'డ్యాని కాయే హ్యూమానిటేరియన్ అవార్డు'కు ఎంపికైన భారతీయ నటి?
  *- ప్రియాంకా చోప్రా*